ప్రజాశక్తి
గురువారం 27 ఫిబ్రవరి 2025 5 అనంతపురం





ఎన్నికల ముందు స్మార్ట్ మీటర్లు వద్దే వద్దు.. అంటూ గొంతుపిక్కటిల్లేలా టిడిపి కూటమి నాయకులు మాట్లాడారు. అధికారంలోకి రాగానే ఆ మాటలను పక్కన బెట్టి సైలెంట్‌గా స్మార్ట్ మీటర్ల ఏర్పాటును షురూ చేశారు. అనంతపురం నగరంతో పాటు పలు ప్రాంతాల్లో ఇప్పటికే వీటి ఏర్పాటు జోరుగా జరుగుతోంది. ప్రీపెయిడ్ పద్ధతుల్లో ఉండే ఈ స్మార్టుమీటర్ల ఏర్పాటు బాధ్యతలను ఆదానీ సంస్థ చేపడుతోంది. అనంతపురం జిల్లాలో ఈ ప్రక్రియ వేగంగా కొనసాగుతుండడం గమనార్హం.

కార్డుదారులకు ఈకేవైసీ బెంగ..!

డీలర్ : హలో... రేహనబేగమేనా మాట్లాడేది..


లబ్ధిదారురాలు : అవును.. మీరు ఎవరు.?


డీలర్ : మీఇంట్లో ఉండే వారందరూ ఆధార్‌కార్డులు తీసుకుని స్టోర్ దగ్గరకు వచ్చి ఈకేవైసీ వేయించుకోండి. లేదంటే మీకు బియ్యం కట్ అవుతాయి. అందరూ రావాలి.

లబ్ధిదారురాలు : సార్.. మాఆయన రోజు కూలి పనికి వెళ్లారు. ఒక రోజు కూలికి వెళ్లకపోతే మా ఇల్లు గడవదు. వెంటనే రావాలంటే ఎలా సార్.. పని లేని రోజున మేము వస్తాం.

డీలర్ : లేదు.. లేదు.. ఈనెల 28వతేదీ లోపు మీ కుటుంబ సభ్యులందరూ ఖచ్చితంగా ఆధార్‌కార్డు తీసుకుని వచ్చి ఈకేవైసీలో వేలిముద్రలు వేయాలి. లేకుంటే రేషన్‌కార్డు రద్దు అవుతుంది.

రేషన్‌కార్డు దారులకు ఈకేవైసీ పేరుతో వస్తున్న ఫోన్‌కాల్స్ ఇవి. గత కొన్ని రోజులుగా కార్డులో ఉన్న ప్రతి ఒక్కరూ ఈకేవైసీ చేయించుకోవాలని, లేకుంటే కార్డు రద్దు అవుతుందంటూ ఫోన్‌కాల్స్ వస్తుండడంతో పేదలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.







.పెనుకొండలో ఈకేవైసీ కోసం రేషన్ షాపు వద్ద గుమిగుడిన రేషన్‌కార్డుదారులు

◆ కార్డులో ఉన్నవారందరూ వేలిముద్రలు వేయాల్సిందే

◆ వేయకపోతే కార్డులో పేరు తొలగిస్తారని ప్రచారం

◆ ఈనెల 28వరకు గడువు

◆ పనులు వదిలిపెట్టి రేషన్‌షాపుల వద్ద లబ్ధిదారుల పడిగాపులు

ప్రజాశక్తి-పెనుకొండ

శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ డివిజన్‌లో 2,31,862 రేషన్ కార్డులున్నాయి. ఈ కార్డుల్లో దాదాపు 9.5లక్షల మంది ఉన్నట్లు అంచనా. ప్రతినెలా 2,320 క్వింటాళ్ల బియ్యాన్ని పౌర సరఫరాల శాఖ కేటాయిస్తోంది. ఈ బియ్యాన్ని 502 రేషన్‌షాపుల ద్వారా కార్డులదారులందరికీ పంపిణీ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో లక్షలాది మంది కార్డుదారులందరూ కేవలం వారం వ్యవధిలోనే ఈకేవైసీ చేయించుకోవాలంటూ ఫోన్లు వస్తున్నాయి. కొన్ని జిల్లాల్లో ఇప్పటికే కార్డుదారులతో ఈకేవైసీ పూర్తి చేయించారు. అధికారుల అలసత్వం, డీలర్ల నిర్లక్ష్యం కారణంగా ఇంత వరకూ సత్యసాయి జిల్లాలో ఈ తంతు పూర్తి కాలేదు. జిల్లా అధికారుల హెచ్చరికలతో పౌరసరఫరాల శాఖ అధికారులు ఆఘమేఘాల మీద ఈ కార్యక్రమం పూర్తి చేసేందుకు ఉపక్రమించారు. వారి నిర్లక్ష్యానికి పేదలను బలి చేస్తూ ఉరుకులు పరుగులు పెట్టిస్తున్నారు. అధికారుల ఆదేశాలతో డీలర్లు హడావుడిగా కార్డుదారులను భయపెట్టి ఈకేవైసీ చేయించే పనిలో నిమగ్నం అయ్యారు.

ఈనెల 28వరకు గడువు

రేషన్‌కార్డులో ఉన్న కుటుంబ సభ్యులందూ ఈనెల 28వ తేదీలోపు వేలిముద్రలు వేసి ఈకేవైసీ చేయించుకోవాలని డీలర్లు గడువు విధిం చారు. దీంతో రేషన్ కార్డు దారులు ఆఘ మేఘాలపై ఆధార్ కార్డులు తీసు కుని కుటుంబ లోని సభ్యులందరినీ రేషన్‌షాపుల వద్దకు పిలుస్తున్నారు. దీంతో రేషన్‌షాపుల వద్ద జనం పడిగాపులు కాస్తున్నారు. ఒక రేషన్ కార్డులో ఉన్న వారిందరితో వేలిముద్రలు తీసుకోవాలంటే కనీసం 10 నుంచి 15 నిమిషాల వ్యవధి పడుతోంది. సర్వర్ సమస్యలు తోడు కావడంతో ఉదయం నుంచి సాయంత్ర వరకూ 10 నుంచి 20 కుటుంబాలు మాత్రమే ఈకేవైసీ చేసే పరిస్థితి క్షేత్ర స్థాయిలో కన్పిస్తోంది.

పనులు వదిలిపెట్టి పడిగాపులు

రేషన్ కార్డులున్న కుటుంబాలు అత్యధికంగా రోజు కూలిపనులు చేసుకునే పేదలుంటారు. ఈకేవైసీ చేయించుకోడానికి కుటుంబం మొత్తం రేషన్ షాపుల వద్ద రోజంతా పడిగాపులు పడాల్సి వస్తోంది. ఉదయం వస్తే సాయంత్రం అయిన వేలిముద్రలు వేయలేని పరిస్థితులున్నాయి. నెట్‌వర్క్ సరిగా పనిచేయలేదని, వేలిముద్రలు పడడం లేదని ఇలా ఏదో ఒక సమస్యతో రోజంతా స్టోర్‌వద్దే ఉండిపోవాల్సి వస్తోంది.

కార్డులో పేరు తొలగిస్తారని ప్రచారం

కార్డులో ఉన్న కుటుంబసభ్యులందరూ వేలిముద్రలు వేస్తేనే బియ్యం వస్తాయని, లేకుంటే కార్డుల్లో పేర్లు తొలగిస్తారనే ప్రచారం సాగుతోంది. దీంతో రేషన్ కార్డు దారుల్లో భయం పట్టుకుంది. ప్రతినెల వచ్చే బియ్యం రాకపోతే కుటుంబ పోషణ భారం అవుతుందని పలువురు కార్మికులు ఆందోళనకు గురవుతున్నారు.



ఈకేవైసీ వేలిముద్రలు వేస్తున్న మహిళ

విద్యార్థులకు ఇబ్బందులు

కార్డుల్లో ఉన్న వారందరూ ఈకేవైసీ చేయించుకోవాలనే నిబంధనతో ఇతర ప్రాంతాల్లో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులు ఇబ్బందులు పడుతుఆన్నరు. ఉన్నఫళంగా చెప్పడంతో వారంతా సెలవులు పెట్టి సొంత ఊరికి వచ్చి ఈకేవైసీ చేయించేందుకు ఇబ్బందిపడుతున్నారు. పరీక్షల సమయం కావడంతో వారిని పంపడానికి పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలు ఒప్పుకోవడం లేదు.

'స్మార్ట్' షురూ..!

◆ అనంతలో 22,447 విద్యుత్ మీటర్లు ఏర్పాటు

◆ ఎన్నికల ముందు వ్యతిరేకించిన కూటమి

◆ అధికారంలోకి రాగానే సైలెంట్‌గా స్మార్టు మీటర్ల ఏర్పాటు



ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

అనంతపురం జిల్లా పరిధిలో అన్ని రకాలు కలిపి మొత్తం 8,90,534 మీటర్లు ఉన్నాయి. ఇందులో 200 యూనిట్లకంటే ఎక్కువ బిల్లులు వచ్చే అన్ని మీటర్లను స్మార్టు మీటర్లుగా మార్చాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలసి నిర్ణయించాయి. ఇప్పుడు జరుగుతన్న విద్యుత్ పంపిణీలో నష్టాలను అంచనా వేయడంతోపాటు, నివారణకు చర్యలు తీసుకునే పేరుతో దీన్ని చేపట్టారు. రీ వ్యాంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సర్వీస్ సెక్టార్ (ఆర్‌డిఎస్‌ఎస్) పేరుతో దీన్ని చేపడుతున్నారు. అనంతపురం జిల్లాలో ఇప్పుడున్న విద్యుత్ మీటర్ల స్థానంలో ప్రీపెయిడ్ మీటర్లను అమర్చాలని నిర్ణయించారు. ఈ మేరకు ఇప్పుడు విద్యుత్ బిల్లులు 200 యూనిట్లకంటే అధికంగా వచ్చేవాటిని మార్చాలని నిర్ణయించారు. ఈ మేరకు జిల్లాలో 5,52,534 మీటర్లను స్మార్టు మీటర్లుగా మార్చాలని నిర్ణయించారు. ఇది అమర్చడం పది సంవత్సరాల పాటు నిర్వహణ బాధ్యతలను గత ప్రభుత్వ హయాంలోనే ఆదానీ సంస్థకు అప్పగించారు. ఇందుకోసం రూ.357 కోట్ల నిధులను కేటాయించారు. ఈ సంస్థ ఇప్పటికే ఈ మీటర్ల ఏర్పాటు ప్రక్రియను ప్రారంభించింది. నేరుగా ప్రజలకు సంబంధించిన మీటర్లు మారిస్తే వ్యతిరేకత వస్తుందని భావించి ముందుగా నగర పాలక సంస్థ, ప్రభుత్వ కార్యాలయాల భవనాలకు వీటిని అమరుస్తున్నారు. అదే క్రమంలో వాణిజ్యపరమైన వాటికి కూడా ఈ మీటర్లను ఏర్పాటు చేస్తున్నారు. అనంతపురం జిల్లాలో ఈ మీటర్ల ఏర్పాటు గతనెలాఖరు వరకు చూస్తే 22,447 అమర్చారు. రాబోయే రోజుల్లో వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లను వేరు చేయడం వంటివి కూడా చేయనున్నారు.

వ్యతిరేకత వ్యక్తమవుతున్నా ముందుకే...

స్మార్ట్ మీటర్ల వద్దంటూ ప్రతిపక్షంలో ఉండగా తెలుగుదేశం నాయకులు పెద్ద ఎత్తునే డిమాండ్ చేశారు. యువగళం వేదికగా ప్రస్తుత రాష్ట్ర మంత్రి నారా లోకేష్ స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించడంతో పాటు వాటిని ఏర్పాటు చేస్తే పగలగొట్టండి అంటూ ప్రజలకు పిలుపునిచ్చారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చాక వాటిని మరచి మరింత వేగవంతంగా స్మార్ట్ మీటర్లను ఆ ప్రభుత్వం జిల్లాలో ఏర్పాటు చేస్తూ పోతోంది. కొత్తగా ఏర్పాటు చేయబోయే మీటర్లు ప్రీపెయిడ్‌గా ఉంటాయి. ఇందులో బ్యాలెన్సు అయిపోతూనే విద్యుత్ సరఫరా అగిపోయే అవకాశముంది. ప్రస్తుతానికి ఇంకా పాత పద్ధతిలోనే బిల్లులు తీసుకున్నా, స్మార్ట్ మీటర్ల ఏర్పాటు పూర్తయిన వెంటనే ప్రీపెయిడ్ చెల్లింపులు ప్రారంభం కానున్నాయి.



అపరిశుభ్రంగా ఉన్న ఆర్టీసీ స్థలంలో ఉన్న పందుల గుంపు

ఆర్టీసీ స్థలం.. అపరిశుభ్రతకు నిలయం..!

పందుల ఆవాసాలుగా వాణిజ్య సముదాయాలు

ప్రజాశక్తి-అనంతపురం


అనంతపురం ఆర్టీసీ సంస్థకు కోట్ల విలువైన ఆస్తులు నగరంలో ఉన్నాయి. ఆర్టీసీ స్థలాలు, వాణిజ్య సముదాయాల నుంచి లక్షల రూపాయల ఆదాయం ఆర్జిస్తున్నారు. ఆర్టీసీ మైదానంలో ఆర్టీసీ జోనల్ ఛైర్మన్ రీజినల్ మేనేజర్ డిపో మేనేజర్ కార్యాలయాలు ఉన్నాయి. నిరంతరం వేలాదిమంది ఆర్టీసీ ద్వారా పలు ప్రాంతాలకు వెళ్తున్నారు. అలాంటి ఆర్టీసీ సంస్థ మైదానాలు, ఖాళీ స్థలాలను గాలికి వదిలేయడంతో మురికికూపాలుగా మారాయి. పందులు ఇతర పశు వులు వేదికగా చేసుకుని అక్కడ జీవనం చేస్తున్నాయి. నిరంతరం రద్దీగా ఉండే ప్రదేశంలో ఇలా పందులు స్వైర విహారం చేస్తుండడంపై జనం అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ స్థలాలను పరిశుభ్రం చేయించాలని స్థానికులు పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎవరూ పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా ఆర్టీసీ ఉన్నతాధికారులు పాలకవర్గం ఆర్టీసీ వాణిజ్య సముదాయాల చుట్టుపక్కల నెలకొన్న అపరిశుభ్రత తొలగించాలని అక్కడున్న స్థానికులు కోరుతున్నారు.

విద్యుత్ భారాలపై 2న సదస్సు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

మార్చి 2వ తేదీ ఆదివారం నగరంలోని పాతూరు అమ్మవారి శాలలో 'విద్యుత్ సంస్కరణలు – ప్రజలపై భారం' అన్న అంశంపై ఆంధ్రప్రదేశ్ పట్టణ పౌర సంఘాల ఐక్యవేదిక సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం నాయకులు తెలిపారు. సదస్సు నిర్వహణపై బుధవారం నగరంలోని మున్సిపల్ కాంప్లెక్స్ ఆవరణలో సన్నాహక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది రసూల్, పట్టణ పౌర సంఘాల ఐక్యవేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి రాజమోహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2వ తేదీన జరిగే సదస్సుకు సదస్సుకు పట్టణ పౌర సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శి ఆంజనేయులు ప్రధాన వక్తగా హాజరవుతారన్నారు. నగర ప్రజలు, ప్రజా సంఘాలు ఇందులో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజు, న్యాయవాది సత్యనారాయణ, శ్రీనివాస్, వెంకటేష్, సోమర రాహుల్ పాల్గొన్నారు.

బాడీ బిల్డింగ్ పోటీల్లో శివతేజకు స్వర్ణం



సాధించిన పతకంతో శివతేజ

ప్రజాశక్తి-అనంతపురం సిటీ

బాడీ బిల్డింగ్‌లో చారుగుండ్ల శివతేజ విజయ పరంపర కొనసాగుతోంది. ఈమారు ఏకంగా 80 కిలోల విభాగంలో స్వర్ణం సాధించి సత్తా చాటాడు. హైదరాబాద్‌లో జరిగిన బాడీ బిల్డింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో శివతేజ ఆంధ్రప్రదేశ్ తరఫు పాల్గొని 80 కిలోల విభాగంలో విజేతగా నిలిచి స్వర్ణ పతకం సాధించాడు. శివతేజ మాట్లాడుతూ ఈ నెల 28వ తేదీ బెంగళూరులో జరిగే మిస్టర్ ఇండియా బాడీ బిల్డింగ్ పోటీల్లో సత్తా చాటి అనంతపురం నగరానికి జాతీయస్థాయిలో పేరు తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని తెలిపారు. శివతేజ విజయం పట్ల తల్లిదండ్రులు రాయదుర్గం మలేరియా సబ్ యూనిట్ అధికారి నాగేంద్రప్రసాద్, టీచర్ అరుణ, వైద్యాధికారులు, నగరవాసులు హర్షం వ్యక్తం చేశారు.

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు

ప్రజాశక్తి-బెళుగుప్ప



శిక్షణ డీఎస్పీ అష్రఫ్ అలీ

పోలీసులు ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి, వారి సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేయాలని శిక్షణ డీఎస్పీ అష్రఫ్‌అలీ సూచించారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శిక్షణలో భాగంగా ఎస్పీ ఆదేశాల మేరకు ఒక నెల ఈ స్టేషన్‌కు నియమించారన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో పర్యటించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా శాంతి భద్రతల పరిరక్షణ కోసం కృషి చేస్తానన్నారు. అలాగే శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రధానంగా పేకాట, మట్కా, నాటుసారా తయారు చేసే వారిని కనిపెట్టి కేసులు నమోదు చేసి రిమాండ్‌కి తరలిస్తామన్నారు. ఏ గొడవలు లేకుండా ప్రశాంతంగా జీవించాలన్నారు. ఆయనతో పాటు హెడ్ కానిస్టేబుల్ బాల నరసింహులు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

అనాథ పిల్లలకు చేయూత

ప్రజాశక్తి-తాడిపత్రి రూరల్

మండలంలోని ఆవుల తిప్పాయపల్లి గ్రామం వద్ద ఉన్న రమణ మహర్షి ఆశ్రమంలో చదువుతున్న అనాథ పిల్లలకు బుధవారం తాడిపత్రి పట్టణానికి చెందిన లక్ష్మీనారాయణ చేయూతనందించారు. లక్ష్మీనారాయణ తన పుట్టినరోజు సందర్భంగా భార్య 32వ వార్డు కౌన్సిలర్ లక్ష్మీదేవి, తమ పిల్లలతో కలిసి ఆశ్రమంలోని పిల్లలకు నూతన దుస్తులు, ఆశ్రమం అవసరాల కోసం ఓ ద్విచక్ర వాహనాన్ని అందించారు. ఆశ్రమ నిర్వాహకులు, పిల్లలు లక్ష్మీనారాయణ కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.

చుక్కలూరులో నేరేడు మొక్కలు నరికివేత

బాధిత రైతుకు ఏపీ రైతు సంఘం పరామర్శ



నరికివేసిన నేరేడు మొక్కలను చూపుతున్న బాధిత రైతు

ప్రజాశక్తి-తాడిపత్రి రూరల్

అనంతపురం జిల్లా తాడిపత్రి మండల పరిధిలోని చుక్కలూరు గ్రామంలో 43 నేరేడు మొక్కలను గుర్తుతెలియని వ్యక్తులు బుధవారం తెల్లవారుజామున నరికి వేశారు. రూరల్ పోలీసులు, బాధితుడు తెలిపిన సమాచారం మేరకు... చుక్కలూరు గ్రామానికి చెందిన మెడికుర్తి శ్రీనివాసులు తనకున్న ఒకటిన్నర ఎకరంలో మామిడి, నేరేడు మొక్కలను సాగు చేసుకున్నాడు. రెండు సంవత్సరాల కాలం ఉన్న నేరేడు మొక్కలు వచ్చే ఏడాది దిగుబడికి రానున్నాయి. ఇంతలో గుర్తు తెలియని వ్యక్తులు 43 నేరేడు మొక్కలను నరికేశారు. దిగుబడి వచ్చే మొక్కలు నరికి వేయడంతో బాధిత రైతు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. విషయం తెలుసుకున్న రూరల్ పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. రైతు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.



నేరేడు మొక్క

మొక్కలు నరికిన దుండగులను శిక్షించాలి : రైతుసంఘం

చుక్కలూరు గ్రామంలో రైతు శ్రీనివాసులకు చెందిన 43 నేరేడు మొక్కలను నరికేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని రైతుసంఘం నాయకులు డిమాండ్ చేశారు. రైతు సంఘం మండల కార్యదర్శి రాజారామిరెడ్డి, నాయకులు జయశేఖర్ రెడ్డి, రెడ్డి రమేష్, శ్రీనివాసులు బుధవారం ఉదయం బాధిత రైతు పొలాన్ని పరిశీలించారు. నరికివేసిన నేరేడు మొక్కలను పరిశీలించి బాధిత రైతుతో మాట్లాడారు. అనంతరం రైతుసంఘం నాయకులు మాట్లాడుతూ ఇటీవల మొక్కలు నరికే సంస్కతి ఎక్కువైందన్నారు.



నరికివేసిన నేరేడు మొక్కలను చూస్తున్న రైతుసంఘం నాయకులు

ఆరుగాలం శ్రమించి సాగు చేసిన పంటలను ఇలా నరికేయడం, తొలగించడం విష సంస్కృతి అన్నారు. బాధిత రైతు శ్రీనివాసులుకు ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఘటనకు కారణమైన దుండగులను అరెస్టు చేసి శిక్షించాలన్నారు.

త్వరలోనే అండర్ పాస్ నిర్మిస్తాం : ఎమ్మెల్యే



రామ్‌నగర్ బ్రిడ్జి కింద పార్కు ఏర్పాటుకు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే

ప్రజాశక్తి-అనంతపురం

గత ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలో రూ. 11 లక్షల కోట్ల అప్పులు చేసి వెళ్లిపోగా, సిఎం చంద్రబాబు రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఎమ్మెల్యే చొరవతో మంజూరైన రూ. కోటి ఎస్ క్యాప్ నిధులతో బుధవారం రామ్‌నగర్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి కింద పార్క్ నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ టిడిపి హయాంలోనే ఈ బ్రిడ్జిని నిర్మించారని, అయితే గత ఐదేళ్లలో కనీసం చిన్న అభివృద్ధి కూడా ఇక్కడ జరగలేదన్నారు. అందుకే తాను ఎమ్మెల్యే అయిన తర్వాత రూ. కోటి నిధులు తీసుకొచ్చి బ్రిడ్జి కింద పార్కు, పిల్లలు ఆడుకునే ఆట స్థలం, జిమ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే ఈ ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద అండర్ పాస్ బ్రిడ్జి కూడా నిర్మిస్తామని తెలిపారు. గత ఐదేళ్లలో గాడి తప్పిన రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దుతూ సిఎం చంద్రబాబు పాలన సాగిస్తున్నారని, అనంతపురం నగర అభివృద్ధికి కూడా ఆయన ఎంతగానో సహకరిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో మేయర్ వసీం, టిడిపి నగర ఉపాధ్యక్షుడు సుధాకర్ నాయుడు, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ పిఎల్‌ఎన్ మూర్తి, నగర ప్రధాన కార్యదర్శి ముక్తియార్, కార్పొరేటర్లు బాలాంజనేయులు, అనిల్‌కుమార్, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్‌అహ్మద్, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సైఫుద్దీన్, బెస్త సాధికార కమిటీ రాష్ట్ర నాయకుడు చేపల హరి, నాయకులు దాడి మల్లికార్జున, గోపాల్‌గౌడ్, వెంకటేశ్వరరెడ్డి, సికిందర్, శ్రీనివాస్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

జెఎన్‌టియు అభివృద్ధికి కృషి చేస్తా

అనంతపురం జెఎన్‌టియు అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. జెఎన్‌టియు నూతన విసి సుదర్శనరావు బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే దగ్గుపాటితో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. వారు యూనివర్సిటీకి సంబంధించి పలు అంశాలపై చర్చించారు. గత ఐదేళ్లలో యూనివర్శిటీలు రాజకీయాలకు వేదికగా మారాయని, ఈ ప్రభుత్వంలో అలాంటి వాటికి అవకాశం లేదన్నారు. ఏదైనా సరే పూర్తి పారదర్శకంగా ఉండేలా చూసుకోవాలన్నారు. ఈ విషయంలో మా వైపు నుంచి పూర్తి సహకారం ఉంటుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

పేద మహిళకు తోపుడుబండి వితరణ

'మీ ఇంటికి–మీ ఎమ్మెల్యే' కార్యక్రమంలో భాగంగా నగరంలోని అశోక్‌నగర్‌కు చెందిన నిరుపేద దంపతులు సుజాత, నాగభూణం దంపతులకు ఇచ్చిన హామీని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ నెరవేర్చారు. ఎమ్మెల్యే సొంత ఖర్చులతో అశోక్‌నగర్‌కు చెందిన సుజాతకు బుధవారం టిడిపి అర్బన్ కార్యాలయంలో తోపుడుబండి అందజేశారు. చిరు వ్యాపారం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించు కునేందుకు మహాశివరాత్రి రోజున నిరుపేద కుటుంబానికి తోపుడుబండి అందజేయడం సంతోషంగా ఉందన్నారు. త్వరలోనే రుణ సౌకర్యం కూడా కల్పిస్తామని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు గంగారామ్, సరిపూటి రమణ, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్‌యాదవ్, నాయకులు మణికంఠబాబు, ఉప్పర నారాయణస్వామి, గురు, సైపుద్దీన్, మనోహర్, బాబాజీ, కదిరప్ప పాల్గొన్నారు.

తపోవనం శివాలయాన్ని దర్శించిన ఎమ్మెల్యే

అనంతపురం రూరల్ : మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా తపోవనం శివాలయంలో నిర్వహించిన శివపార్వతుల కళ్యాణోత్సవంలో ఎమ్మెల్యే దగ్గుపాటి టిడిపి నాయకులతో కలిసి పాల్గొ న్నారు. ఆయన వెంట రాయల్ మురళి, ఆసుపత్రి అభివద్ధి కమిటీ సభ్యుడు గంగారామ్, సుధాకర్ నాయుడు ఉన్నారు.



లింగాలబండ పశుపతినాథున్ని దర్శించుకుంటున్న ప్రభుత్వ విప్ దంపతులు

పశుపతినాథుని సన్నిధిలో ప్రభుత్వ విప్

ప్రజాశక్తి-రాయదుర్గం రూరల్

దక్షిణ భారతదేశంలోనే అరుదైన పశు పతినాథుడి ఆలయాన్ని ప్రముఖ పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దుతామని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు తెలిపారు. మహాశివరాత్రి సందర్భంగా బుధవారం సాయంత్రం ఆయన కుటుంబ సమేతంగా మండలంలోని చదం గ్రామ సమీపంలో వెలసిన పశుపతినాథుడి ఆలయాన్ని సందర్శించి స్వామివార్లకు ప్రత్యేక పూజలుచేశారు. కాలవ మాట్లాడుతూ దేశంలోనే ఏకైక ఈ పశుపతినాథుని ఆలయాన్ని అభివృద్ధి చేసి దక్షిణ భారతదేశంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో ఒకటిగా తీర్చిదిద్దుతామని ప్రకటించారు. ఎంతో ప్రాచీన, ప్రాశస్త్యమైన ఈ ఆలయ అభివృద్ధికి త్వరలోనే ఒక నిర్దిష్టమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తామన్నారు. మూడు దశల్లో ఈ ఆలయ అభివృద్ధిని చేస్తామని స్పష్టం చేశారు. ఆయన వెంట టిడిపి మండల కన్వీనర్ హనుమంతు, నాయకులు టంకశాల హనుమంతు ఉన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com

విలీనసభ ప్రచార గోడపత్రిక విడుదల



ఐఎఫ్‌టియు కమిటీ విలీన సభ కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-గుంతకల్లు

రాజమండ్రి నగరంలో మార్చి 2వ తేదీ జరిగే ఐఎఫ్‌టియు రెండు కార్మిక సంఘాల విలీన సభను విజయవంతం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సురేష్ పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం స్థానిక ఐఎఫ్‌టియు కార్యాలయంలో నాయకులు ప్రచార గోడపత్రికలను విడుదల చేశారు. బి.సురేష్ మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన ప్రజల హక్కులు, భావ ప్రకటన స్వేచ్ఛను కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం 11 ఏళ్లుగా తీవ్రంగా అణిచివేస్తుందని మండిపడ్డారు. రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తూ తన ఫాసిస్ట్ పరిపాలనను సాగిస్తోందన్నారు. దేశం రూ. 147 లక్షల కోట్ల అప్పుల్లో ఉంటే మోడీ ప్రభుత్వం వేల కోట్ల రూపాయలతో ఉత్తరప్రదేశ్‌లో మహా కుంభమేళా నిర్వహించి, కోట్లాది మంది ప్రజల హృదయాల్లో హిందూ మతోన్మాదం నింపుతూ దేశంలో లౌకికవాద స్ఫూర్తిని దెబ్బతీస్తుం దన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో రెండు విప్లవ కార్మిక సంఘాలు ఒకటి కావడం రాష్ట్రంలో కార్మిక ఉద్యమాలను మరింత విస్తృతపరచడానికి, బలపడడానికి ఉపయోగపడుతుందన్నారు. కావున రాజమం డ్రిలో జరిగే విలీన సభను విజయవంతం చేయాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టియు పట్టణ అధ్యక్షులు హనుమంతు, కార్యదర్శి రామాంజనేయులు, జిల్లా కమిటీ సభ్యులు సత్తార్, రఘునాథరెడ్డి, కమిటీ సభ్యులు నారాయణ, బాషా, రామ్‌దాస్, మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

'జెకె దివ్యశ్రీ' మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభం



'జెకె దివ్యశ్రీ' మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్

ప్రజాశక్తి-అనంతపురం సిటీ

నగరంలోని ఆదిమూర్తినగర్‌లో బుధ వారం 'జెకె దివ్యశ్రీ' మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌ను ప్రముఖ వైద్యులు డాక్టర్ రామ్మోహన్ సతీమణి ఉమామహేశ్వరి పున్ణప్రారంభించారు. సుదీర్ఘకాలం గా దివ్యశ్రీ హాస్పిటల్‌గా ఖ్యాతి గడించిన దివ్యశ్రీ ఆసుపత్రి ఇక నుంచి డాక్టర్ జాషువా కాలేబ్, డాక్టర్ కృష్ణ విపి ఆధ్వర్యంలో అత్యాధునిక వైద్య సౌకర్యాల తో సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలతో మల్టీ స్పెషా లిటీ సేవలను అందుబాటులోకి తీసుకొస్తుంది. డాక్టర్ జాషువా కాలేబ్ మాట్లాడుతూ అనంతపురం జిల్లా ప్రజలకు జెకె దివ్యశ్రీ మల్టీ స్పెషాలిటీ హాస్పి టల్ ద్వారా న్యూరో గ్యాస్ట్రో ఎంట్రాలజీలో మెరుగైన వైద్య సేవలు అందిస్తామని తెలిపారు. మెరుగైన సేవలు అందించే లక్ష్యంతో ప్రముఖ సీనియర్ వైద్యు లు డాక్టర్ రామ్మోహన్ పర్యవేక్షణలో న్యూరో, గ్యాస్ట్రో వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు. నిరంతరం నిష్ణాతులైన వైద్యులు, సిబ్బంది పర్య వేక్షణలో జెకె దివ్యశ్రీ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి తెచ్చా మన్నారు. ఈ అవకాశాన్ని ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి అనంతపురం నగరానికి చెందిన పలువురు అధికారులు, ప్రముఖ వైద్యులు, తదితరులు హాజరయ్యారు.

పాముకాటుతో టిడిపి కార్యకర్త మృతి



రాజన్న కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందిస్తున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి-బ్రహ్మసముద్రం

మండలంలోని గుండిగానిపల్లి గ్రామా నికి చెందిన టిడిపి కార్యకర్త రాజన్న(50) పాము కాటుకు గురై మృతిచెందాడు. గ్రామస్తులు తెలిపిన వివరాలు.. రాజన్న బిటిపి ఆయకట్టు కింద వరి పంట సాగు చేశాడు. పంటకు నీరందించేందుకు మంగళ వారం సాయంత్రం తోటకు వెళ్లాడు. పంటకు నీరు పెడుతుండగా విషపురుగు కాటు వేయడంతో స్పృహ తప్పిపడిపోయాడు. గమనించిన చుట్టుపక్కల పొలాల రైతులు అతడిని కళ్యాణదుర్గం ఆసుపత్రికి తీసుకెళ్లే ప్రయత్నం చేయగా అప్పటికే మృతిచెందాడు. విషయం తెలుసుకున్న గుండుగానిపల్లి టిడిపి నాయకులు రాజన్న మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరా మర్శించారు. పార్టీ తరపున సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. అదే గ్రామానికి చెందిన గిడ్డనీలప్పగారి రామచంద్ర రూ. 5వేలు అందజేశారు. నివాళులర్పించిన వారిలో రాష్ట్ర తెలుగు రైతు కార్య దర్శి కురుగౌడ, నాగిరెడ్డి, చంద్రన్న, డీలర్ కేశవర్ధన్ గౌడ్, ఐటిడిపి నాయకులు బజ్జన్నగౌడ, భీమరెడ్డి, తిప్పేస్వామి, రామాంజనేయులు, రవీంద్ర, రామంజి, వన్నూరుస్వామి, తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్‌ను ఢీకొన్న ఆర్టీసీ బస్సు.. పలువురికి గాయాలు



బండల ట్రాక్టర్‌ను ఢీకొన్న ఆర్టీసీ బస్సు

ప్రజాశక్తి-తాడిపత్రి రూరల్

మండలంలోని వెంకటరెడ్డిపల్లి గ్రామ సమీపంలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాలు.. నంద్యాల-తాడిపత్రి ప్రధాన రహదారిపై ముందు వైపు బండల లోడుతో వెళ్తున్న ఓ ట్రాక్టర్‌ను బనగానపల్లి నుంచి వస్తున్న బనగానపల్లి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బస్సు ముందు భాగం ధ్వంసం కాగా డ్రైవర్ కాలు విరగడంతో పాటు తీవ్ర గాయాలయ్యాయి. బస్సులో ప్రయాణిస్తున్న ఆరుగురు ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. వారిని 108 ద్వారా స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ పోలీసులు తెలిపారు.



అన్నదానం చేస్తున్న నిత్యసురభి ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యులు

పేదలు, విద్యార్థులకు అన్నదానం

ప్రజాశక్తి-అనంతపురం

నిత్యసురభి ఛారిటబుల్ ట్రస్ట్ 'పుట్టినిల్లు' ఆశ్రమం ఆధ్వర్యంలో బుధవారం నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పేదలకు, గురుసదన్ ఆశ్రమంలో విద్యార్థులకు అన్నదానం చేశారు. ట్రస్ట్ ఛైర్‌పర్సన్ డాక్టర్. ఎస్.నిర్మలమురళి మాట్లాడుతూ ట్రస్ట్ సభ్యులు క్రాంతికిరణ్, మాధురి దంపతుల కుమార్తె శర్వాణి పుట్టినరోజు సందర్భంగా పేదలు, విద్యార్థులు మొత్తం 150 మందికి అన్నదానం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సుబ్రహ్మణ్యం, ఓబుళపతి, కిష్టప్ప, రవికుమార్, లక్ష్మీ నారాయణ, మణిదీప్, తదితరులు పాల్గొన్నారు.

జంబుకేశ్వరంలో అన్నపూర్ణేశ్వర సేవ

ప్రజాశక్తి-అనంతపురం

నగరంలోని సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి మహాశివరాత్రికి పంచభూత క్షేత్రాల్లో అన్నపూర్ణేశ్వర సేవ(అన్నదానం) కార్యక్రమం నిర్వహిస్తారు. అందులో భాగంగా ఈ సంవత్సరం తమిళనాడులోని తిరుచ్చి జంబుకేశ్వరంలో బుధవారం అన్నపూర్ణేశ్వర సేవ నిర్వహించారు. అన్నపూర్ణేశ్వర సేవలో భాగంగా ఆలయం లోపల, వెలుపల భక్తులకు చక్కెర పొంగలి, పులిహోర, పెరుగన్నం, తదితర పదార్థాలతో అన్నప్రసాదం అందించామని సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయికుమార్ తెలిపారు. విశ్రాంత న్యాయమూర్తి సుబ్రమణ్యకుమార్ దంపతులు రుక్మిణి, సాయికృష్ణ, తల్లి దివాకర్ సౌతాఫ్రికా జగన్నాథ్, కెవిఎస్ ప్రకాష్ తదితరులు ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో సాయి సేవ సేన శ్రవణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

కన్నుల పండువగా పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం

ప్రజాశక్తి-బెళుగుప్ప

మహాశివరాత్రి సందర్భంగా బుధవారం మండలంలోని శివాలయాల్లో పార్వతీపరమేశ్వరుల కళ్యాణోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. స్థానిక శ్రీరామేశ్వరాలయంలో ఉదయం స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు, బిల్వార్చన నైవేద్యం, మహా మంగళహారతి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పురోహితులు పార్వతీ పరమేశ్వరుల కళ్యాణాన్ని కన్నుల పండుగగా నిర్వహించగా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి తిలకించారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్నదానం ఏర్పాటు చేశారు. సాయంత్రం పార్వతీ పరమేశ్వరుల ఉత్సవమూర్తులను పురవీధుల గుండా ఊరేగించారు. రాత్రి భక్తులు 'ఓం నమ: శివాయ' నామస్మరణతో జాగరణ చేశారు. భక్తులకు అన్ని సదుపాయాలు కల్పించామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.



బెళుగుప్పలో శివపార్వతుల కళ్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

బొమ్మనహాల్ : మండలంలోని నేమకల్లు, శ్రీధరఘట్ట, గోవిందవాడ, గోనెహాల్, ఉద్దేహాల్, దేవగిరి, కొలగానహళ్లి గ్రామాల్లో భక్తులు శివరాత్రి జాగారం చేసేందుకు ఆలయాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. రాత్రంతా భక్తా గీతాలపనలు, నాటికలు, చెక్కభజనలు, కోలాటం ఏర్పాటు చేశారు.

పుట్లూరు : మండలంలోని శివాలయాలు శివ నామస్మరణతో మార్మోగాయి. భక్తులు శివాల యాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

నాటుసారా జోలికెళ్లొద్దు



నాటుసారాపై అవగాహన ర్యాలీ చేపట్టిన ఎక్సైజ్ పోలీసులు

ప్రజాశక్తి-గుత్తి

గ్రామాల్లో ప్రజలు నాటుసారా జోలికి వెళ్లరాదని ఎక్సైజ్ సిఐ ఇ.మోహన్‌రెడ్డి సూచిం చారు. నాటుసారా తాగితే అనారోగ్యా నికి గురవు తారని తెలిపారు. నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలం లోని ఈశ్వరపల్లి, జక్కలచెరువు, టి.కొత్తపల్లి గ్రామాల్లో ఎక్సైజ్ అధికారులు నాటుసారా తాగితే కలిగే దుష్పరిణామా లపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఎక్సైజ్ సిఐ మాట్లాడుతూ నాటుసారా తయారుచేసినా, విక్రయిం చినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎక్కడై నా నాటుసారా తయారు చేస్తున్నట్లు, విక్రయిస్తున్నట్లు తెలిస్తే వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ జి.గోపాల్, హెడ్ కానిస్టేబుళ్లు శ్రీరామ్మా, వెంకటరమణ, కానిస్టేబుల్ సునీత, తదితరులు పాల్గొన్నారు.

నార్పలలో చోరీ

ప్రజాశక్తి-నార్పల

స్థానిక దుగుమర్రి రోడ్డులో ఉన్న చర్చి వెనుక నివాసం ఉంటున్న చర్చి పాస్టర్ డేవిడ్ ఇంట్లో బుధవారం మధ్యాహ్నం చోరీ జరిగింది. దొంగలు ఇంట్లోకి చొరబడి రూ. 4 లక్షల నగదు, 10 తులాల బంగారు ఆభరణాలు ఎత్తుకెళ్లారు. బాధితుల ఫిర్యాదు మేరకు ఎస్ఐ సాగర్, పోలీసులు చోరీ జరిగిన ఇంటిని పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

సోలార్ ప్యానళ్లు, మోటార్లు అపహరణ

గుత్తి : మండలంలోని ఎంగిలిబండ గ్రామ సమీపంలో ఉన్న ఓ తోటలో మంగళవారం రాత్రి చోరీ జరిగింది. రైతు శశి కుమార్‌కి చెందిన తోటలో ఏర్పాటు చేసిన సోలార్ ప్యానళ్లు, స్టార్టర్ మోటార్లు, కేబుల్ వైరును గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. బుధవారం ఉదయం తోటకు వెళ్లిన రైతు చోరీ జరిగిన విషయాన్ని గ్రహించాడు. దాదాపు రూ. 2 లక్షలు విలువచేసే వస్తువులను దుండగులు దోచుకెళ్లినట్లు బాధితుడు వాపోయాడు.

IN THE COURT OF 1st ADDLTIONAL JUNIOR CIVIL JUDGE ANANTHAPURAMU
O.S.N0.96/2024

Between :
Andhra Pragathi Grameena Bank Narpala Repd, by its Manger Head office, kadapa **...Plaintiff**

V/S

M/s Muthyalamma swamy self help group Repd by its members,
Maseedukatta, Narpala
1. V.Renukamma, 1st leader
2. V.Eswaramma, 2 d leader & others **...Defendants**

To,
D6: V. Devi W/O Raju, Narpala (Village & Mandal), Ananatapuramu (Dist).

ఇందుమూలముగా తెలియజేయడం ఏమనగా పై దావాలో వాది మీపైన బాకీ వసూలు నిమిత్తం పై దావాను పై కోర్టులో మీపై దాఖలు చేసి ఉన్నారు.సదరు దావాలో మీ హాజరు నిమిత్తం 13/05/2025వ తేదిన వాయిదా ఉన్నది.సదరు తేది 13/05/2025వ తేదిన పై కోర్టులో ఉదయం 10:30 గంటల నుండి కోర్టు ముగియులోపన ఖుద్దున గానీ వకీలు ద్వారా గాని హాజరై సదరు దావా పై ఆక్షేపణలు తెలియజేసుకోవచ్చును.లేని యెడల మీ పరోక్షమున పై దావా తీర్మానించబడును.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)
G.RAM GOPAL
Advocate, Anantapuramu.

IN THE COURT OF PRINICIPAL JUNIOR CIVIL JUDGE,ANANTHAPURAMU
O.S. N0.829/2022

Between :
1. A.Sathyanarayana
2. M.Lalitha
3. A.Nagalakshmi **...Plaintiff**

V/S

1. A. Sulochana
2. A.Sreenath
3. A.Sreelakshmi **...Defendants**

To,
D3:A.Sreelakshmi D/o Late A.Ram Prasad, D.No:9-2-477, Navodaya Colony, Ananatapuramu (Town & Dist).

ఇందుమూలముగా తెలియజేయడం ఏమనగా పై దావాలో వాది మీపైన బాకీ వసూలు నిమిత్తం పై దావాను పై కోర్టులో మీపై దాఖలు చేసి ఉన్నారు.సదరు దావాలో మీ హాజరు నిమిత్తం 02/04/2025వ తేదిన వాయిదా ఉన్నది.సదరు తేది 02/04/2025వ తేదిన పై కోర్టులో ఉదయం 10:30 గంటల నుండి కోర్టు ముగియులోపన ఖుద్దున గానీ వకీలు ద్వారా గాని హాజరై సదరు దావా పై ఆక్షేపణలు తెలియజేసుకోవచ్చును.లేని యెడల మీ పరోక్షమున పై దావా తీర్మానించబడును.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)
G.RAM GOPAL
Advocate, Anantapuramu.

IN THE COURT OF THE PRL.DISTRICT JUDGE: ANANTHAPURAMU
(In the matter of property relating to the minor prithvi M.Samudrala)
G.W.O.P. No:10/2025

Between:
Aparna Pandit W/o Late Manohar Samudrala, Hindu, 53 years, House wife, Plot No:136 & 137, Flat No:101, Revathi Nilayam, VI Phase, KPHB Colony, Hyderabad. **...Petitioner**

and

Nil **...Respondants**

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా పై నెంబరు కేసులో మైనరు అయిన Prithvi M.Samudrala లకు భాగమునకు సంబంధించిన ఆస్తిని అమ్ముటకు పై కోర్టులో అర్జీదారురాలు అర్జీ దాఖలు చేసి యున్నారు.సదరి కేసు04/03/2025వ తేది ఉదయం 10:30 గంటలకు వాయిదా వేసినారు.ఆ రోజు ఎవరికైనా ఎటువంటి ఆక్షేపణలున్నచో స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై తెలుపుకొనవలెను.లేని యెడల పై కేసు అర్జీదారురాలు పరంగా తీర్మానింతురని తెల్పడమైనది.

SCHEDULE

Property situated in the RD and SRD of Anantapuramu and within the corporation limits of Anantapur.

Ward No. T.S.No.
Old-1 135/2} Ac.7.34 cents out of it
New-1 140/1} Ac.0.05½ cents or 0.022 Hs;
Present-1 Plot No:7;

Bounded by: **East**-33 feet road, **South**-Plot No:6 in This D.No:1/450, **West**-House belongs to D.Nos:1/468,1/469 Chennareddy and Mary, **North**-Plot No:8, in This D.No-1/448,
Measurements:**East-West**: 60 feet or 18.01 meters; **North-South**: 40 feet or 12.35 meters; Total: Ac.0.05 ½ cents (out of it minor has got 1/6th share)

(కోర్టు ఉత్తర్వుల మేరకు)
A.Suresh Kumar, Advocate,
Ananthapuram. Cell; 9440204098.

IN THE COURT OF THE Prl.JUNIOR CIVIL JUDGE CUM Judicial Magistrate of First Class ANANTHAPURAMU.
O.S.No: 1652/2023

Between:
Canara Bank.(Rep by its authorized officer, B.Venkateswara Rao,Branch Manager. Canara Bank, Sarada Nagar Branch, Anantapuramu) **...Plaintiff**

and

Chakali Purushotham and another **...Defendants**

Notice to the Defendant No:1 and 2

D1: Chakali Purushotham S/o Chakali Honnurappa, Residing at D.No. 2-76, Plot No. 101, ADITI Enclave Apartments Vidya Nagar Colony, Opp. JNTU Main Gate, Ananthapuramu
D2:Chakali Obulamma W/o Chakali Nallappa, Residing at H.No. 19-12-262, Rani Nagar, Ananthapuramu

పై నెంబరు కేసులో ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తము 18/03/2025వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)
K.Ramesh Babu, Advocate,
Ananthapuram. Cell; 9398549442.

IN THE COURT OF THE IInd ADDL.JUNIOR CIVIL JUDGE: ANANTHAPURAMU.
O.S.No: 688/2023

Between:
Canara Bank.(Rep by its authorized officer, M.Sravan Shankar, Branch Manager.Canara Bank. Marthadu Branch, Garladinne Mandal Anantapuramu Dist.) **...Plaintiff**

and

Gandla Sreenivasulu @ Parnapalli Sreenivasulu. **...Defendant**

Notice to the Defendant

To,
Gandla Sreenivasulu @ Parnapalli Sreenivasulu S/o Parnapalli Sanjanna, residing at D.No. 1-74, Kotanka, Garladinne (M), Ananthapuramu Dist.

పై నెంబరు కేసులో ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తము 20/03/2025వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)
K.Ramesh Babu, Advocate,
Ananthapuram. Cell; 9398549442.

IN THE COURT OF THE IInd ADDL.JUNIOR CIVIL JUDGE: ANANTHAPURAMU.
O.S.No: 173/2024

Between:
Canara Bank.(Rep by its authorized officer, Y. Obula Reddy, Branch Manager. Canara Bank. Old Town Branch, Anantapuramu) **...Plaintiff**

and

M/s Sai Theja Dwakra Mahila Podupu Sangam, Rep. by its members and others **...Defendant**

Notice to the Defendants No: 1, 2, 5, and 7

D1: R. Anitha W/o Rambabu, Residing at D.No. 28-1-786, Buddappa Nagar, Ananthapuramu.
D2: Mary W/o Khajavali, Christian, Residing at D.No. 28-1-798, Buddappa Nagar, Ananthapuramu.
D5: Shikari Sujatha W/o Shikari Ashok, Residing at D.No. 28-1-866, Buddappa Nagar, Ananthapuram
D7: Chaddi Shivamma W/o Shyam, Residing at D.No. 7-4-185, NTR Colony, Ananthapuramu.

పై నెంబరు కేసులో ప్రతివాదులు అయిన మీ హాజరు నిమిత్తము 20/03/2025వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)
K.Ramesh Babu, Advocate,
Ananthapuram. Cell; 9398549442.

IN THE COURT OF THE Prl.JUNIOR CIVIL JUDGE CUM Judicial Magistrate of First Class ANANTHAPURAMU.
O.S.No: 1763/2023

Between:
Canara Bank.(Rep by its authorized officer, Rathod Nagnath,Branch Manager. Canara Bank. Chiyyedu Branch, Anantapuramu Dist) **...Plaintiff**

and

Pulla Hemalatha and another **...Defendants**

Notice to the Defendant No:1

D1: Pulla Hemalatha W/o P. Bala Kullayappa, Kondakinda Agraharam, Bukkaraya Samudram (M), Ananthapuramu Dist.

పై నెంబరు కేసులో ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తము 18/03/2025వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)
K.Ramesh Babu, Advocate,
Ananthapuram. Cell; 9398549442.

IN THE COURT OF THE IIIrd ADDL. JUNIOR CIVIL JUDGE: (EXCISE COURT). ANANTHAPURAMU.
O.S.No: 775/2024

Between:
Canara Bank.(Rep by its authorized officer, Y.Obula Reddy, Branch Manager. Canara Bank. Old Town Branch, Anantapuramu) **...Plaintiff**

and

M/s Yakhaja Mahila Podupu Sangam, Rep, by its members and others **...Defendants**

Notice to the Defendants No: 1, 4, 7, 8, 9 and 10

D1:P. Ayesha D/o Patan Hussain Khan,Residing at D.No. 28-1-629, Buddappa Nagar, Ananthapuramu.
D4:N. Shameera W/o N. Khaleel, Residing at D.No. 6-5-47, Venkatarao Nagar, Ananthapuramu.
D7: B. Parveen Bee W/o B. Ali Abbas, Residing at D.No. 5-365, NTR Colony, Ananthapuramu.
D8: S. Shanu W/o S. Mahaboob Basha, Residing at D.No. 28-887, Nethaji Nagar, Ananthapuramu.
D9: V. Jubedha W/o V. Fakruddin, Residing at D.No. 28-1-610, Buddappa Nagar, Ananthapuramu.
D10:Shameem W/o Khasim Peera, Residing at D.No. 20-519,Adimurty Nagar, Anantapur.

పై నెంబరు కేసులో ప్రతివాదులు అయిన మీ హాజరు నిమిత్తము 06/05/2025వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)
K.Ramesh Babu, Advocate,
Ananthapuram. Cell; 9398549442.

IN THE COURT OF THE IIIrd ADDL. JUNIOR CIVIL JUDGE: (EXCISE COURT). ANANTHAPURAMU.
O.S.No: 128/2024

Between:
Canara Bank.(Rep by its authorized officer, Y.Obula Reddy, Branch Manager. Canara Bank. Old Town Branch, Anantapuramu) **...Plaintiff**

and

M/s Aasar Mahila Podupu Sangam, Rep. by its members and others **...Defendants**

Notice to the Defendants No: 3,4, 6, 8, 9 and 10

D3: Shaik Fairoz W/o Shaik Jafar Vali, Residing at D.No.28-1-598/B, Buddappa Nagar, Ananthapuramu.
D4: Shekhun Begum W/o Yelamakur Jeelan, Residing at D.No. 20-139/A, Nalbanda Street, Ananthapuramu.
D6:Syed Banu W/o S. Anwar Basha, Residing at D.No. 27-80, Munna Nagar, Ananthapuramu.
D8: Shajahan @ Shahanaz W/o Mahaboob Basha, Residing at D.No. 25-415A, Asar Street, Ananthapuramu
D9: K. Suguna Bai W/o Kumar Rao,Residing at D.No. 25-8A, Kayagurala Street, Ananthapuramu.
D10: Padmavathamma W/o A. Nagarathnam Setty, Residing at D.No. 25-349, Asar Street, Ananthapuramu.

పై నెంబరు కేసులో ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తము 06/03/2025వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)
K.Ramesh Babu, Advocate,
Ananthapuram. Cell; 9398549442.

IN THE COURT OF THE IIIrd ADDL. JUNIOR CIVIL JUDGE: (EXCISE COURT). ANANTHAPURAMU.
O.S.No: 774/2024

Between:
Canara Bank.(Rep by its authorized officer,Y. Obula Reddy, Branch Manager. Canara Bank. Old Town Branch, Anantapuramu) **...Plaintiff**

and

M/s Anisha Mahila Podupu Sangam, Rep, by its members and others **...Defendants**

Notice to the Defendant No:1, 2, 4, 5, 6, 7, 8, 9 & 10

D1: P. Subbalakshmi W/o P.Eswaraiah, Residing at D.No. 25-203, Amudala Street Ananthapuramu.
D2: K. Padma @ Kayagurla Padmakshamma W/o K. Sreenivasulu, Residing at D.No. 25-124, Kayagurla street, Ananthapuramu.
D4: P. Sukanya Kumari D/o Pasaavula Rama Chandraiah, Residing at D.No. 25-206-A, Amudala street, Ananthapuramu.
D5: J. Parvathi W/o Jogi Adinarayana, Residing at D.No. 25-187, Vadlabanda street, Ananthapuramu.
D6:P. Rangamma W/o P. Ramachandra, Residing at D.No. 25-202, Amudala street, Ananthapuramu
D7:J. Raziya Begum W/o Jamakayala Mahammad Rafi, Residing at D.No. 28-126-B, Boya street, Ananthapuramu.
D8: G. Reshma D/o Jafar, Residing at D.No. 27-39, Munna Nagar, Ananthapuramu.
D9: B. Uma Devi W/o Bestha Paramesh, Residing at D.No. 25-245-A, Munna Nagar, Ananthapuramu.
D10:N. Renuka C/o N. Veeranna, Hindu, Residing at D.No. 27-182, Munna Nagar, Ananthapuramu.

పై నెంబరు కేసులో ప్రతివాదులు అయిన మీ హాజరు నిమిత్తము 06/03/2025వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)
K.Ramesh Babu, Advocate,
Ananthapuram. Cell; 9398549442.

IN THE COURT OF THE Prl.JUNIOR CIVIL JUDGE CUM Judicial Magistrate of First Class ANANTHAPURAMU.
O.S.No: 217/2024

Between:
Canara Bank.(Rep by its authorized officer, Y.Obula Reddy,Branch Manager. Canara Bank. Old Town Branch,Anantapuramu) **...Plaintiff**

and

M/s Narayana Mahila Podupu Sangam, Rep, by its members and others **...Defendants**

Notice to the Defendant No: 1, 2, 3, 4, 5, 6, 8, 9 &10

D1: Shaik Shamshad W/o Shaik Abdul Shukur, Residing at D.No. 19-3-50-1, Rani Nagar, Ananthapuramu.
D2: Shaik Mehataj D/o Shaik Abdul Shukur, Residing at D.No. 19-3-50-1, Rani Nagar, Ananthapuramu.
D3:Parvathi W/o Krishnamurthy Late, Residing at D.No. 28-438-80, Buddappa Nagar, Ananthapuramu.
D4: K Brahmani D/o Venkataramudu, Residing at D.No. 28-1-495-A, Buddappa Nagar, Ananthapuramu.
D5:Muthyalamma W/o Sake Peddanna, Residing at D.No. 28-1-951, Buddappa Nagar, Ananthapuramu.
D6: Nagamma D/o Venkataramana, Residing at D.No. 28-3-4, Vincent Ferrar Nagar, Ananthapuramu.
D8:K.Anithamma w/o Venkataramudu, Residing at D.No. 28-1-495-A, Buddappa Nagar, Ananthapuramu.
D9: Sofiya w/o S.Mahaboob Basha, Residing at D.No. 28-1-675 Buddappa Nagar, Ananthapuramu.
D10:D.Thulasi Bai W/o Gopal Naik,Residing at D.No. 12-1-829-D, Ashok Nagar, Ananthapuram.

పై నెంబరు కేసులో ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తము 27/03/2025వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)
K.Ramesh Babu, Advocate,
Ananthapuram. Cell; 9398549442.

IN THE COURT OF THE Ist ADDL.JUNIOR CIVIL JUDGE : ANANTHAPURAMU.
O.S.No: 223/2024

Between:
Canara Bank.(Rep by its authorized officer, Y. Obula Reddy, Branch Manager. Canara Bank. Old Town Branch, Anantapuramu) **...Plaintiff**

and

M/s Chennakesava Mahila Podupu Sangam, Rep. by its members and others **...Defendants**

Notice to the Defendant No: 3, 6, 7 & 9

D3: A. Suvarthamma W/o Late A.Sabhapathi, Christian, Residing at D.No. 11-685, Obuldev Nagar, Ananthapuramu.
D6:N.Banu W/o N.Babu, Residing at D.No. 4/1152, Mahatma Nagar, Yarraguntla, Kadapa Dist
D7:N. Noorjahan D/o N. Babu, Residing at D.No. 28/721-2, Sangamesh Nagar, Ananthapuramu.
D9:D. Samarpanamma W/o D. Thimothi Christian, Residing at D.No. 17-1-109, Venugopal Nagar, Ananthapuramu.

పై నెంబరు కేసులో ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తము 02/04/2025వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)
K.Ramesh Babu, Advocate,
Ananthapuram. Cell; 9398549442.

IN THE COURT OF THE IIIrd ADDL. JUNIOR CIVIL JUDGE: (EXCISE COURT). ANANTHAPURAMU.
O.S.No: 124/2024

Between:
Canara Bank.(Rep by its authorized officer, Y.Obula Reddy, Branch Manager, Canara Bank. Old Town Branch, Anantapuramu). **...Plaintiff**

and

M/s Gousulvara Mahila Podupu Sangam, Rep, by its members and Others **...Defendants**

Notice to the Defendants No: 1, 2, 5, 6, 8, 9 and 10

D1: C. Sujatha @ Tandu pandu Sujatha W/o C.Rama Krishna, Residing at D.No. 28-1-466, Buddappa Nagar, Ananthapuramu.
D2: Shaik Khaja Bee W/o Shaik Subahan,, Residing at D.No. 28-1-472, Buddappa Nagar, Ananthapuramu.
D5:Saake Varalakshmi W/o Saake Manohar, Residing at D.No. 28-1-785, Buddappa Nagar, Ananthapuramu.
D6: Mangala Suseela W/o M. Venkata Ramana Residing at D.No.28-3-4, Buddappa Nagar,
D8: D.Khairun Bee W/o Dudekula Mabu, R/at D.No: 29-110, Maruthi Nagar, Dharmavaram,
D9: S. Ramadevi W/o S. Ramana, Residing at D.No. 28-1-162, Buddappa Nagar, Ananthapuramu.
D10: M. Shamshad W/o M. Noorulla, Residing at D.No. 28-1-559, Buddappa Nagar, Ananthapuram

పై నెంబరు కేసులో ప్రతివాదులు అయిన మీ హాజరు నిమిత్తము 17/03/2025వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)
K.Ramesh Babu, Advocate,
Ananthapuram. Cell; 9398549442.

IN THE COURT OF THE IIIrd ADDL. JUNIOR CIVIL JUDGE: (EXCISE COURT). ANANTHAPURAMU.
O.S.No: 167/2023

Between:
Canara Bank.(Rep by its authorized officer,Anke Kiran Kumar, Sr. Manager. Canara Bank. SME Branch, Ram Nagar, Anantapuramu) **...Plaintiff**

and

M/s Swadesh Home Products, Rep by its Prop. Bandla Palli Mainuddin and another **...Defendants**

Notice to the Defendants No: 1 and 2

D1: M/s Swadesh Home Products, Rep by its Prop. Bandla Palli Mainuddin S/o Bandlapalli Yusuf , residing at #4-1-838, 6th Road, Honda Showroom Backside, Ananthapuramu.
D2:Kacheri Meharun Bee W/o Late Kacheri Mohammed Rasool, residing at #19-2-615, Rani Nagar, Ananthapuramu.

పై నెంబరు కేసులో ప్రతివాదులు అయిన మీ హాజరు నిమిత్తము 26/03/2025వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)
K.Ramesh Babu, Advocate,
Ananthapuram. Cell; 9398549442.

IN THE COURT OF THE IIIrd ADDL. JUNIOR CIVIL JUDGE: (EXCISE COURT). ANANTHAPURAMU.
O.S.No: 126/2024

Between:
Canara Bank.(Rep by its authorized officer, Y. Obula Reddy, Branch Manager Canara Bank, Old Town Branch Anantapuramu) **...Plaintiff**

and

M/s Mahammadiya Mahila Podupu Sangam, Rep. by its members and others **...Defendants**

Notice to the Defendants No: 1, 4, 5, 6, 8, 9 and 10

D1: K. Brahmani W/o Kamasala Venkataramudu, Residing at D.No. 28-1-495/A, Buddappa Nagar, Ananthapuramu.
D4: Kamsala Anithamma w/o Venkataramudu, Residing at D.No. 28-1-495/A, Buddappa Nagar, Ananthapuramu.
D5: Beebi W/o Pattan Roshan Khan,Residing at D.No. 28-1-518, Buddappa Nagar, Ananthapuramu.
D6:Heena W/o Rehman, Residing at D.No. 28-3-945, Nethaji Nagar, Ananthapuramu.
D8: Y. Shyamala W/o Yaramanti Mallappa, Residing at D.No. 12-1-258, Ashok Nagar, Ananthapuramu.
D9: S. Noora W/o S. Noor Basha @ S. Abdhulla, Residing at D.No. 2-45, Syndicate Nagar, Rachanapalli, Ananthapuramu.
D10: S. Lakshmi W/o S. Nagu, Residing at D.No. 28-1-466, Buddappa Nagar, Ananthapuramu.

పై నెంబరు కేసులో ప్రతివాదులు అయిన మీ హాజరు నిమిత్తము 25/03/2025వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)
K.Ramesh Babu, Advocate,
Ananthapuram. Cell; 9398549442.

IN THE COURT OF THE IInd ADDL.JUNIOR CIVIL JUDGE: ANANTHAPURAMU.
O.S.No: 1409/2023

Between:
Canara Bank.(Rep by its authorized officer, D.Ventakasubbaiah, Branch Manager, Canara Bank.Rapthadu Branch, Rapthadu Mandal) **...Plaintiff**

and

Yerragunta Chenna Krishna Reddy @ Yerragunta Chinna Krishna Reddy **...Defendant**

Notice to the Defendant

To,
Yerragunta Chenna Krishna Reddy @ Yerragunta Chinna Krishna Reddy S/o Y. Chenna Kesava Reddy, residing at D.No. 6-5-185, Venkata Rao Nagar, Near Panduranga Temple, Rapthadu Mandal, Ananthapuramu

పై నెంబరు కేసులో ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తము 26/03/2025వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)
K.Ramesh Babu, Advocate,
Ananthapuram. Cell; 9398549442.

IN THE COURT OF THE Ist ADDL.JUNIOR CIVIL JUDGE:ANANTHAPURAMU.
O.S.No: 566/2024

Between:
Canara Bank.(Rep by its authorized officer, M.Ramesh, Branch Manager. Canara Bank. Singanamala Branch, Singanamala Mandal Anantapuramu Dist.) **...Plaintiff**

and

V.Chennappa and another **...Defendants**

Notice to the Defendant No:1 & 2

D1: V. Chennappa S/o V. Venkatappa, residing at E. Narasapuram (V), Singanamala (M), Ananthapuramu Dist.
D2: N. Sreenivasulu S/o N. Mallaiah, residing at Bandameeda Palli (V), Singanamala (M), Ananthapuramu Dist.

పై నెంబరు కేసులో ప్రతివాదులు అయిన మీ హాజరు నిమిత్తము 02/04/2025వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)
K.Ramesh Babu, Advocate,
Ananthapuram. Cell; 9398549442.